శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

రెండేళ్ల బిఎడ్ కోర్సుకు బదులు

1 ఏడాది బిఎడ్ కోర్సు ప్రతిపాదించిందా?

నెల్లూరు రూరల్, మార్చి 10, ప్రభాతవార్త జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్‌సిటిఈ) రెండేళ్ల బిఎడ్‌కు బదులుగా ఒక సంవత్సరం బిఎడ్ కోర్సును ప్రతిపాదించింది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఆయన లోక్‌సభలో దీనిపై పలు ప్రశ్నలు వేశారు. 2014 లో 1 సంవత్సరం బిఎడ్ కోర్సును ఆపివేసి ఇప్పుడు తిరిగి ప్రారంభించడానికి గల కారణాలు ఆరాతీశారు. బి.ఎడ్. కోర్సును అందించే సంస్థలు 2028 నాటికి బహుళ విభాగ సంస్థలుగా మారాలన్న ప్రతిపాదన ఉందా అని వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి), 2020 ప్రకారం 4 సంవత్సరాల మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీలకు సమానమైన కోర్సు పూర్తి చేసిన లేదా ఏదొక స్పెషాలిటీలో మాస్టర్స్ డిగ్రీ పొందిన, లేదా ఆ స్పెషాలిటీలో సబ్జెక్ట్ టీచర్ కావాలనుకునే ఉపాధ్యాయ విద్యార్థుల కోసం 1 సంవత్సరం బిఎడ్ ప్రవేశపెట్టడం తప్పనిసరి అన్నారు. ఎన్ఈపి 2020 ప్రకారం, ఎన్ఈపిని నిబంధనలు, 2025 పేరుతో నిబంధనలు ప్రమాణాలను రూపొందించిందన్నారు. వీటిని 20.02.2025న నాటి పబ్లిక్ నోటీసు ద్వారా పబ్లిక్ డొమైన్‌లో ఉంచినట్లు వివరించారు. ఎన్ఈపి 2020 నిర్దేశించిన ప్రకారం, ఎన్‌సిటిఈ నిబంధనలు 2025 ముసాయిదాలో పేర్కొన్న విధంగా బిఈడ్ అందించే సంస్థలు 2028 నాటికి బహుళ విభాగ సంస్థలుగా మారాల్సి ఉందన్నారు. ఎన్‌సిటిఈ నిబంధనలు, 2025 ముసాయిదా దశలో ఉన్నందున ఇప్పటివరకు ఇనిస్టిట్యూషన్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానించలేదని స్పష్టం చేశారు.

యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయండి..

- కోవూరు నియోజకవర్గంలో 30 వేల మంది గిరిజనులు వున్నారు
- గిరిజన కాలనీలలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్ సెంటర్స్ ఏర్పాటు చేపట్టండి
- దళిత బిడ్డల కోసం స్కిల్ సెంటర్ పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించండి
- సచివాలయ స్థాయిలో ఒక నోడల్ ఆఫీసర్ నియమించి గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : ఎస్సీ,ఎస్టీల వెనుకబాటుతనం పై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అసెంబ్లీలో గళమిప్పారు. కోవూరు నియోజకవర్గంలోని దళిత, గిరిజన సమస్యలను ఆమె సోమవారం శాసనసభలో ప్రస్తావించారు. కోవూరు నియోజకవర్గంలో వున్న 138 గిరిజన కాలనీలలో దాదాపు 30 వేల వరకు గిరిజనులు వున్నారని వారిలో 90 శాతానికిపైగా ధారిద్ర్య రేఖకు దిగువన వున్నారని గిరిపుత్రల దయనీయ జీతాలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సభ దృష్టికితెచ్చారు. నిరక్ష్యరాస్యత అవగాహనా రాహిత్యంతో పాటు చాలా మందికి ఆధార్ కార్డులు లేని కారణంగా కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేకపోతున్నారన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్‌డ్రైవ్ చేపట్టాలని కోరారు. గిరిపుత్రుల దీనస్థితి చూసి ఇందుకూరుపేట మండలంలో తన చొరవతో 500కు పైగా ఆధార్ కార్డులు చేయించిన విషయాన్ని వివరించారు. సచివాలయ స్థాయిలో ఓ నోడల్ ఆఫీసర్ ను ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సామామకంగా వెనుకబడ్డ గిరిజనుల కోసం యువగళం పాదయాత్ర సందర్భంగా యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న మంత్రి లోకేష్ హామీ అమలుచేసి యానాదులము ఆదుకోవాలని అభ్యర్థించారు.పొట్టకూటి కోసం వలసబాట పడుతూ సంచార జీవితం గడిపే యానాదులకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా చేపల వేటకు వలలు, సైకిళ్ళు , ఆటోలు అందించాలని మనవి చేశారు.గత ఐదేళ్లలో మాటము తప్ప దళితులకు ఆర్థిక లబ్దిమకూర్చే ఏ పథకం అమలుకు నోచు కోలేదన్నారు. దళిత బిడ్డల స్కిల్‌డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ అందించి ఉపాది అవకాశాలు చూపించాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో 120కి పైగా వున్న దళితకాలనీలలో పాతికేళ్ల క్రితమ ప్రభుత్వం కట్టించిన పక్కాగృహాలు శిధిలావస్థకు చేరాయని కొత్తగా పక్కా గృహాలు మంజూరు చేయాలనీ కోరారు. ఇళ్ళు లేక రోడ్ల పక్క,కాలువల పక్కన గుడెసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న దళిత, గిరిజనుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తిసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. ము ఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయండి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 10, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలుపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 12 నెలల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రకటించిందని చెప్పారు. ఆ మేరకు ప్రతినెల మూడో శనివారం జిల్లాలో ఆయా శాఖల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి నెలా ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛాంధ్ర థీమ్ మేరకు ఆ నెలలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముందుగానే ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు యాక్షన్ ప్లాన్ ను ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కు ముందుగానే అందించాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్వచ్ఛాంధ్ర పై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు స్వచ్ఛంద కార్యక్రమాలను ప్రత్యేకంగా పర్యవేక్షించి, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలులో జిల్లా స్థాయి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, డస్ట్ బిన్ల వినియోగం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మొదలైన స్వచ్ఛాంధ్ర అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. డి ఆర్ డి ఏ, డ్వామా, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, విద్యాశాఖ, కాలుష్య నియంత్రణ మండలి, రవాణా శాఖ, పిడి హౌసింగ్ మొదలైన శాఖలు ప్రధానంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై డాక్యుమెంటరీ రూపొందించి, ఫోటోలు అందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజలకు చేరువయ్యేలా చేపట్టాలని, జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తయారు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ ఉదయభాస్కరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ, డిఆర్‌డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, వేణుగోపాల్, ఆర్‌అండ్‌బిఎస్ఈ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, డీఈవో బాలాజీ రావు, డిటిసి చందర్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా సర్వే అధికారి నాగ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలుతున్న కలప

- అధికారుల కనుసన్నల్లోనే దోపిడి

వరికుంటపాడు, మార్చి 10, ప్రభాత వార్త ప్రభుత్వ సొమ్మే కదా అమ్ముకున్నా అడిగే వారు లేరు అనే ధీమాతో అధికారుల కనుసన్నల్లో లక్షల రూపాయలు విలువ చేసే కలప సంపదను దోచుకుంటున్నారు. మండలంలోని నక్కలగండి రిజర్వాయర్ సంబంధించిన ఆనకట్ట, వాగుల్లో ఉన్న వేప కర్ర, చిల్ల కర్రను కొంత మంది వ్యక్తులు, అధికారులు కుమ్మక్కై అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు ప్రకారం కర్ర వేలంపాట నిర్వహించాల్సి ఉండగా ఓ అధికారి అత్యాత్సాహం ప్రదర్శించి నిబంధనలు మరచి తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల విలువ చేసే కలపను అక్రమంగా తరలిస్తూ కొంత మంది జేబులు నింపుకుంటున్నారు. ఇదేమిటని అడిగితే అధికారులే డ్యామ్ పరిసరాలు శుభ్రం చేయిస్తున్నాం అని చెప్పడం అందులో వారి భాగస్వామ్యం ఎంత ఉందో బహిర్గతమవుతుంది. ఇదే విషయంపై ఇరిగేషన్ డీఈ రమణారావును వివరణగా కోరగా నిబంధనల మేరకు వేలం పాట వేయకుండా కర్ర తరలించకూడదని, సంబంధిత విషయంపై విచారించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వరికుంటపాడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తాము కూ డా శాఖాపరంగా సమగ్రంగా విచారణ చేసిఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేసి, వారి సూచన మేరకు చట్టపరమైన చర్యలు తీసుకం టామనిడి.రమణారావు తెలిపారు.

బీద రవిచంద్రకు అభినందనలు తెలిపిన లోకేష్

నెల్లూరు,మార్చి 10, ప్రభాత వార్త– వైద్యం శాసనసభ్యులు కోటానుంచి టీడీపీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన టీడీపీ సీనియర్‌నేత, జాతీయ ప్రధాన కార్య దర్శి తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా మా జీ అధ్యక్షుడు బీద రవిచంద్ర సోమవారం మర్యా దపూర్వకంగా మంత్రి లోకేష్‌ను కలిశారు. ప్రజా సమస్యలను శాసనమండలి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రవిచంద్రకు లోకేష్ అభినం దనలు తెలిపారు.

నిర్దిష్ట గడువులోగా అర్జీల పరిష్కరణ..

- ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 10,ప్రభాతవార్త ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నినిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, డ్వామాపీడీ గంగాభవాని,డిఆర్‌డిఎ పీడీ నాగరాజకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. అర్జీదారులకు భోజనం సదుపాయం ప్రతిసోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో అర్జీలు అందజేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించారు. ప్రతిసోమవారం అర్జీదారులకు మధ్యాహ్నం భోజనం అందించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం పట్ల అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

◆ **లష్కర్లను నియమించాలని వినతి...** రైతు లపంట పొలాలకు నీళ్లు వదిలేందుకు లష్కర్లు లేనందున రైతులు చాలా నష్టపోతున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేతలు ఎస్‌కె మహబూబ్, దుంపల సుబ్బారావు, కమలాకర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదని, 2023-24లో లష్కర్లు లేనందున 20 టిఎంసీల నీరువృథా అయ్యాయనిచెప్పారు. రైతుల పొలాలకు సక్రమంగా నీళ్లు అందించేందుకు వెంటనే లష్కర్లను నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు.

◆ **రాష్ట్రంలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి:** రాష్ట్ర విభజన అనంతరం మన రాష్ట్రానికి అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లేనందున దూరవిద్య విద్యార్థులు, సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారని అధ్యయన కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. హైదారాబాద్‌కు అంబేద్కర్ విశ్వవిద్యాల యం చెందినందున ఈ సంవత్సరం ఏకంగా ఆంధ్రప్రదేశ్‌లో అడ్మిషన్లు నిలిపి వేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసు కుందన్నారు. గడిచిన మూడేళ్లుగా మన రాష్ట్రంలోని అంబేద్కర్ యూనివర్శిటీ అభ్యాసక కేంద్రాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్లకు,సిబ్బందికి జీతాలు కూడా నిలిపివేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ వర్శిటీలో అడ్మిషన్లు పొందిను సుమారు 2లక్షల మంది మన రాష్ట్ర విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మన రాష్ట్రంలోనే అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్న వించాలని వారుజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

◆ **ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 309 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 133, మున్సిపల్ శాఖకు సంబంధించి 30, సర్వేకు 13, పంచాయతీరాజ్ శాఖకు 16, పోలీసుశాఖకు 43, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 9 అర్జీలుఅందాయి.ఈ అర్జీలపైసానుకూలంగా స్పం దించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరి ష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నుడాఛైర్మన్‌కి దమ్ము, ధైర్యం ఉంటే 126 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలి

కోటంరెడ్డికి సవాలు విసిరిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కావలి, మార్చి10 ప్రభాతవార్త నుడాఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే మగాడివైతే కావలిలో ఆక్రమణకు గురైన 126 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. కావలి వైసిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. వైసిపి పాలనలో 126 ఎకరాలు ప్రభుత్వభూమి ఆక్రమణకు గురైందని మా మీద ఆరోపణలు చేయడం కాదని, దమ్ముంటే వాటిని స్వాధీనం చేసుకుని మగాడివనిపించుకోవాలని నుడా ఛైర్మన్ కోటంరెడ్డికి ఆయన సవాలు విసిరారు. పొద్దస్తమానం ప్రెస్‌మీట్లుపెట్టి ఎమ్మెల్యే మాట్లాడితే 30 కోట్లు ఇచ్చారన్నారని, నేను బెదిరిస్తే 40కోట్లు వస్తాయనంటూ కోటంరెడ్డి బెదిరిస్తున్నాడా... లేక నిజంగానే ఆ 126 ఎకరాలను స్వాధీనం చేసుకుంటావా అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి సవాల్‌చేశారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి ఇటీవల కావలికి వచ్చి దంబాలు పలికారన్నారు. నువ్వు నిద్రపోతున్నావా, మీ అధికారులు నిద్రపోతున్నారా... అంటూ ఆయన దుయ్యబట్టారు. అక్రమలేఅవుట్లో ఉన్న ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకోకుండా, ప్రభుత్వబోర్డులు వేయకుండా ఉండడంపట్ల బేరసారాలకోసమేనా... అంటూ ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా 126 ఎకరాలు ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకోండి, ఆ స్థలాలలో ఫెన్సింగ్ కాని, ప్రభుత్వబోర్డులు కాని ఏర్పాటుచేసి ప్రభుత్వభూమిని రక్షించాలన్నారు.

–ఫీజుపోరును జయప్రదం చేయండి... 12వ తేది వైసిపి ఆధ్వర్యంలో నెల్లూరులో ఫీజుపోరు ఉద్యమం జరుగుతుందని, జయప్రదం చేయాలని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్ని నెరవేరలేదన్నారు. అమ్మఒడి ఎత్తేశారన్నారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌కు మంగళంపాడారన్నారు. వైసిపిపాలనలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని పేద విద్యార్థుల భవిష్యత్తుకోసం 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేస్తే, టిడిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యంచేసి ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుకు గండికొట్టారన్నారు. ఫీజుపోరు ఉద్యమానికి విద్యార్థులు, ప్రజలందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు నాసిరకం విత్తనాలు పంపిణిచేసి రైతులను నట్టేట ముంచేశారని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు.

–నిరుపేద కుటుంబంలో జన్మించా... కష్టపడి పైకివచ్చా... తాను నిరుపేద కుటుంబంలో జన్మించానని, కష్టపడి వ్యాపారాలుచేసి పైకివచ్చానని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇటీవల ఆయనపై చేసిన విమర్శలను ఖండిస్తూ మాట్లాడారు. తాను రాజకీయాల్లోకి రాకముందు కావలిలో కళ్యాణమండపం, విద్యాలయాలు కట్టించానన్నారు. ఇల్లు కట్టుకున్నానన్నారు. తన తండ్రి తనను ఒక్కడినే బాగా చదివించారన్నారు. బెంగుళూరుకుపోయి వ్యాపారాలుచేసి పైకివచ్చానన్నారు. నేనేంటో కావలి ప్రజలకు, నెల్లూరుజిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసునన్నారు. మాది జమీందారి కుటుంబంకాదన్నారు. పేద కుటుంబంలో జన్మించి ఉన్నతచదువులు చదివి బెంగుళూరులో వ్యాపారాలుచేసి ఆర్థికంగా స్థిరపడ్డానన్నారు. అంతేతప్ప మాది జమీందారికుటుంబం అంటూ తాను డబ్బాలు కొట్టుకోలేదన్నారు. నాపై విమర్శలు చేసేవారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. సమాధానం చెబితే తన వాల్యూ పోతుందన్నారు. ఈ సమావేశంలో కావలి నియోజకవర్గంలోని వైసిపి నేతలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్‌లో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కావలి గ్రీష్మ నామినేషన్ దాఖలా ప్రక్రియలో సోమవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీలో నామినేషన్ ప్రక్రియ జరగగా.. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని గ్రీష్మకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.అనురాధ, తదితరులు ఉన్నారు.

రిలయన్స్ సంస్థకు 2600 ఎకరాలు అవసరమా?

- పరిశ్రమలకు కేటాయించిన భూములు ఏళ్ల తరబడి ఖాళీగా ఉండటం బాధాకరం
- ప్రతి సెజ్ లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి రైతుల త్యాగానికి సార్థకత చేకూర్చాలని కోరుతున్నాం
- నైపుణ్యం కలిగిన విద్యావంతులెందరో మన ప్రాంతంలోనే ఉన్నారు.. వారందరికీ ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించాలి
- అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ముత్తుకూరు, మార్చి 10, ప్రభాతవార్త ముత్తుకూరు మండలం కృష్ణపట్నం వద్ద పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం 2008లో 2600 ఎకరాల భూమిని రిలయన్స్ సంస్థకు అప్పగించారు. 2008 నుంచి ఆ భూములు ఖాళీగానే ఉన్నాయి. ఎకరాకు రూ.30 వేలు లెక్కన వేసుకున్నా ఏడాదికి రూ.9 కోట్లు ఆదాయం పోయిందని అసెంబ్లీలో సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇం డస్ట్రీయల్ పాలసీ ప్రకారం భూములు కేటాయించిన తర్వాత రెండేళ్లలో పరిశ్రమ కార్యకలాపాలు ప్రారంభం కావాలన్నారు. రెండేళ్లు కాకపోయినా నాలుగేళ్లకైనా ప్రారంభించవచ్చు అని అలా కాకుండా ఏళ్ల తరబడి భూములను బీడుగా పెట్టి రైతులు, రైతు కూలీలను పనులు లేకుండా పస్తులు పెట్టడం దురదృష్టకరమన్నారు. అప్పట్లో ఎకరాకు రూ. 3 లక్షల పరిహారం ఇస్తామంటే మేం ఒప్పుకోలేదు..నేను ఓడిపోయి ప్రతిపక్షంలో ఉన్నా రైతులకు అండగా నిలిచి ఎకరాకు రూ.7 లక్షల నుంచి రూ.7.70 లక్షలు ఇప్పించామన్నారు. అప్పట్లో రూ.7 లక్షలకు శంషా బాద్ ప్రాంతంలో వస్తుందని ఆయా కంపెనీల ప్రతినిధులు అభ్యంతరం తెలిపినా మేం రాజీపడలేదు. పోరా టం సాగించి ఆ రోజుల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించామన్నారు. 2029 నాటికి రూ.20 వేల కోట్లతో రెండు యూనిట్లు పెడతామని ఇప్పుడు రిలయన్స్ సంస్థ ముందుకొచ్చిదంటున్నారు. ఒక్కో యూనిట్‌లో 800 నుంచి 1000 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయంటున్నారు. ఆ ఉద్యోగాలను కూడా స్థానికులకే ఇవ్వాలని కోరుతున్నాను. నైపుణ్యం కలిగిన వారు మన ప్రాంతంలోనే ఎందరో ఉన్నారన్నారు. 2600 ఎకరాల భూమి అంతా తమకు అవసరమని రిలయన్స్ సంస్థ చెబుతోందని అన్నారు. ఆ కంపెనీ పెట్టే పరిశ్రమలకు అంత భూమి అవసరం ఉందా..అనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలి అని, మిగిలిన భూములను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ఇతర పరిశ్రమలకు అప్పగించాలన్నారు. రిలయన్స్ సంస్థకు కేటాయించిన భూములే కాదు..జిల్లాలో ఇంకా వేలాది ఎకరాల భూములు ఖాళీగా ఉన్నా యన్నారు. పీవి నరసింహరావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పెన్నార్ డెల్టాలోని 2700 ఎకరాలతో రాచర్ల పాడు వద్ద కిసాన్ సెజ్ ఏర్పాటు చేశారు. కృష్ణపట్నం సెజ్‌లో 7 వేల ఎకరాలు, మేనకూరు సెజ్ లోనూ ఇంకా భూములు ఖాళీగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 10 ఎకరాల నుంచి 1000 ఎకరాల వరకు ఎంత భూమి ఉన్నా సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం శుభపరిణామం అన్నా రు. ఇప్పటికే ఖాళీగా ఉన్న వేలాది ఎకరాల భూములను ఉపయోగంలోకి తీసుకొచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్ఐఓ

నెల్లూరు,మార్చి11 ప్రభాతవార్త–విద్య ఇంటం పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నగరంలోని స్థానిక దర్గామిట్టలోని డికే , బివికే, రామలింగాపురంలోని శ్రీచైతన్య, హరినాథపురంలోనిబివికే, నారాయణ కళాశాల్లలోని కేంద్రాలను సోమవారం ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తనిఖీచేశారు.పరీక్షలు జరుగుతున్న తీరు, బోర్డు నిభందనల అమలు , సిబ్బంది పనితీరు, సిసి కెమెరాలు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేడుజరిగిన పబ్లిక్ పరీక్షల్లో 21313మంది జనరల్ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 20990మంది హాజరైయ్యారని,323మంది గైర్హాజరైయ్యారన్నారు. ఓకేషనల్ విద్యార్థులు 1000మంది హాజరు కావాల్సి ఉండగా 956మంది హాజరు అయ్యారని, 44మంది విద్యార్థులు గైర్హాజరైయ

మైనింగ్ లీజు రద్దైన భూములను దళితులకు ఇవ్వాలి

సైదాపురం, మార్చి 10, ప్రభాత వార్త : మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో ఉన్న వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీకి సంబంధించి లీజు రద్దైన భూము లను నిరుపేదలైన దళితులకు పంచి వారికి యాజమాన్య హక్కు ప్రభు త్వం కల్పించాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య డిమాండ్ చేశారు. ఈవిషయాన్ని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలుపుతూ తహశీల్దార్ ఈగ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా పేదలకు ఒక ఎకరాం భూమిని కూడా పంచకుండా ప్రభుత్వ భూములను పరిశ్రమల పేరుతో బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించడం దారుణమని తెలిపారు. తక్షణమే కూటమి ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి భూమి లేని నిరుపేదలకు భూమిని పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఊటుకూరు గ్రామంలో వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీ మైనింగ్ లీజు రద్దైన భూములను దళితులకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య, ఐఎఫ్‌డీయు జిల్లా అధ్యక్షులు కే.రమేష్, మమత, అనూష తదితరులు పాల్గొన్నారు.

యువత పోరును విజయవంతం చేయండి

ఆత్మకూరు, మార్చి10, ప్రభాతవార్త: విద్యార్థులు , నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం తెలిసేందుకు వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రమైన నెల్లూరులో నిర్వహించే యువత పోరు కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని వైసి పి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్. ఆదిశేషయ్య, పట్టణ కన్వీనర్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పట్టణంలోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో సోమవారం వైసిపి నాయకులు, యువత నాయకులు , విద్యార్థి నాయకులతో కలిసి యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి 12న జరిగే యువతపోరు కార్యక్రమంలో ఎద్ద ఎత్తున వైసిపి నాయకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు , నిరుద్యోగులతో కలిసి అన్ని కలెక్టర్ కార్యాలయాలకు ర్యాలీగా వెళ్ళి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేస్తామన్నారు. త్రైమాసికాలుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ , వసతిదీవెన కింద ఇవ్వాల్సిన 4600కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు భృతి ఇవ్వాలని , కొత్త మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలను బయటపెడుతూ యువత పోరును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కాశీనాయన ఆశ్రమ కూల్చివేత తగదు కడపజిల్లా లోని బద్వేల్ నియోజకవర్గంలో నల్లమల అటవీప్రాంతంలో ఉన్న అవధూత కాశీనాయన సత్రంలో నిత్యం అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతుంటాయని , అలాంటి ఆశ్రమాన్ని కూల్చివేసే చర్యలు కూటమి ప్రభుత్వానికి తగదని ఆత్మకూరు వైసిపి నాయకులు పేర్కొన్నారు. సనాతన ధర్మం గురించి పదే పదే మాట్లాడి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ తమ శాఖ పరిధిలోనే ఈ ఆశ్రమ కూల్చివేతలు జరుగుతున్న విషయం గురించి తక్షణమే జోక్యం చేసుకొని నిలుపుదల చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సైతం ఈ విషయంలో చొరవ చూపాలని వారు కోరారు. గత 30సంవత్సరాల నుండి ఎంతోమంది అన్నార్తులకు అన్నం పెట్టే కాశీనాయన ఆశ్రమాలను కూల్చివేయడం మహాపాపమని వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ఆంధ్రా సుబ్బారెడ్డి, ముతీవర్, తోడేటి మణి, కలాం, ఖాదర్, మస్తాన్, కొప్పోలు వెంకటేశ్వర్లు, పాలేటి వెంగళరెడ్డి, యువత నాయకులు నాగా సుబ్రహ్మణ్యం రెడ్డి, గోవర్ధన్, యువత , విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

తడిచెత్త, పొడి చెత్త సేకరణ తనిఖీ

బిట్రగుంట మార్చి 10 ప్రభాతవార్త : బోగోలు మండల విస్తరణ అధికారి షేక్ నయూమ్ తాజ్ హసన్ సోమవారం బోగోలు యాదవ పాలెం నందు తడి చెత్త, పొడి చెత్త సేకరణ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం లో ప్రజలు అంతా అంబా సిదర్లకు సహకరించి పరిశుభ్రతకు సంహరి ంచాలని కోరారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి జహీర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

రవీంద్రబాబుకు దేహానికి నివాళులర్పించిన మంత్రి

నెల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త-వైద్యం : సమాజ సేవకులు, శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, ఆర్యవైశ్య ప్రముఖులు పత్తి రవీంద్రబాబు పార్థివదేహానికి నెల్లూరులోని వారి నివాసంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ మిత్రుడు పత్తిబాబు కుటుం బానికి భగవంతుడు మనోధైర్యం కలిగించారన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పూలే దంపతులకు నివాళులర్పించిన ప్రసాద్

నెల్లూరు, మార్చి10, ప్రభాతవార్త-వైద్యం : సాయివిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా జనతా ఫౌండేషన్ ఫౌండర్ దాసరి ప్రసాద్ సోమవారం నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న మహాత్మాజ్యోతిరావుపూలే, సావిత్రి బాయి పూలేల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాసరి ప్రసాద్ మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా టీచర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే ఆశయ సాధన కోసం జనతా ఫౌండేషన్ పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మురళి హరి రమేష్ ప్రతాప్ రామ్‌మోహన్, మహేష్, రాజేంద్రప్రసాద్, జనతా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నారాయణపురం పాఠశాలలో సోమవారం ఉదయం డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నిరుపేద మహిళలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత డాక్టర్ చీదరాల చెన్నయ్య సౌజన్యంతో చీరలు పంపిణి చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతు పేద మహిళలకు ప్రతి ఏటా చీదరాల చెన్నయ్య చీరలు పంపిణి చేయడం సంతోషించ వలసిన విషయమాన్నారు. అలాగే భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిభాయి పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టీచర్ తుమ్మల కల్పన, విద్యాకమీటి చైర్మన్ మోర్ల గోవర్ధన్, మిండ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ వర్కర్ రాజేశ్వరీ, స్వీపర్ నాగమణి, రాజమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

చెంచు లక్ష్మీపురం లో వ్యక్తి ఆత్మహత్య

బిట్రగుంట మార్చి 10(ప్రభాతవార్త: బోగోలు మండలం చెంచులక్ష్మీపురం లో సోమవారం బిజ్జం. వెంకారెడ్డి (75) అనే వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడినట్లు బిట్రగుంట ఎస్ఐ భోజ్యానాయక్ తెలిపారు. ఇటీవల అయన ఇంట్లో అలనాపాలన చూసే పనిమనిషి శాంత ఆత్మహత్య చేసుకొన్నా నేపథ్యంలో తనను కుటుంబ సభ్యులు ఎవరు చూసేవారు ఉండరని మనస్థాపంతో వెంకారెడ్డి కూడా ఆత్మహత్యకు పాల్పడట్టు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్య శాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలం



తోటపల్లిగూడూరు, మార్చి 10, ప్రభాతవార్త : రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు మండలంలోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో ఆయన హాజరై విలేకర్లతో మాట్లాడారు. వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి మేలు జరగలేదని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనీసం గిట్టుబాటు దర లేకుండా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ పార్టీ అసెంబ్లీలో రైతులు ప్రజల సమస్యలపై ధ్వజమెత్తి అధికార పార్టీని ఇరుకున పెడుతుందని ఎన్డీఏ కూటమి నాయకులను ఇబ్బందికి గురి చేస్తుందని కారణం చేత కనీసం అసెంబ్లీకి రాకుండా కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని కాకాణి విమర్శలు చేశారు. మేము అధికారంలో ఉన్నప్పుడు రైతులకు గాని ప్రజలకు గాని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న రైతులకు కాని సామాన్య మానవులు గాని ఎటువంటి భరోసా లేకుండా వ్యవహరిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అధికారులు నాయకులు అందుబాటులో ఉండి పేద ప్రజలను ఆదుకోవాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కుటుంబ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా వారి పందాలో వారు నడుచుకుంటున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు కూటమి ప్రభుత్వంలో ఏఒక్క విధంగా కూడా ఎలాంటి న్యాయం జరగకపోగా అన్యాయానికి గురవుతున్నారని, ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు ఏదో చేస్తారని ఎదురు చూశారు అయినా ఏ ఒక్క పని కూడా చేయకపోగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా కాలయాపన చేశారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్లకోమాపై అవగాహన తప్పనిసరి.. లేదంటే చూపు మాయం

నెల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త-వైద్యం : గ్లకోమా(నీటి కాసులు) వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని లేదంటే కంటి చూపు పోయే ప్రమాదం ఉందని జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ శార్వాణి తెలిపారు. గ్లకోమా వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ శార్వాణి మాట్లాడారు. ఈనెల 9 నుంచి 15 వరకు గ్లకోమా వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. గ్లకోమా వచ్చిన వారికి కంటిలో వెనుక భాగాన ఉన్న ఆప్టిక్ నరం దెబ్బతింటుందన్నారు. చూపు మసగబారడం, ఎదురుగా చుక్కలాగా కనిపించడం లాంటి లక్షణాలుంటాయన్నారు. కంటి నుంచి నీరు గారడం జరుగుతుందన్నారు. ఫలితంగా చూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డాక్టర్ వద్దకు వచ్చి పరీక్షలు చేయించుకుని గ్లకోమాగా నిర్ధారించుకునే లోపే 60 శాతం వరకు చూపు పోతుందన్నారు. ఒక్కసారి ఇలా కోల్పోయిన చూపును తిరిగి తీసుకురాలేమన్నారు. తర్వాత ఉన్న చూపును కాపాడుకునేందుకు మాత్రమే వైద్యం ఉందన్నారు. బీపీ, షుగర్ ఉన్నవారికి 40 ఏళ్లు నాటికి వారికి, కుటుంబంలో ఎవరికైనా గతంలో గ్లకోమా వచ్చిన వారికి ఈ జబ్బు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే 40 ఏళ్లు దాటిన వారు ప్రతి ఆరు నెలలకోమారు కంటి పరీక్ష చేయించుకోవాలన్నారు. బీపీ, షుగర్, కుటుంబంలో ఎవరైనా అంతకుముందు గ్లకోమా భారిన పడి ఉంటే ఇలాంటి హైరిస్క్ ఉన్న వారు క్రమం తప్పకుండా ముందస్తు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. తాము గ్లకోమా వ్యాధిపై అన్ని ఏరియా, సామాజిక ఆసుపత్రిలో పాటు జిల్లా ఆసుపత్రి నగరంలోని టీచింగ్ ఆసుపత్రిలో రోగులకు ఈనెల 15 వరకు గ్లకోమా వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తెలుసుకోవాలని కోరారు. 4801 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ తాము ఆగష్టు నుంచి 524 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేపట్టిన స్కూల్ హెల్త్ ప్రోగ్రాంలో 1.05.25 మంది విద్యార్థులకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని డాక్టర్ శార్వాణి తెలిపారు. వీరిలో 4801 మంది విద్యార్థులకు సైట్ ఉందని గుర్తించి వారికి గత ఫిబ్రవరి నాటికి కళ్లద్దాలు పంపిణీచేశామన్నారు. ఇందుకోసం రూ.12.50 లక్షలు ఖర్చు చేశాడన్నారు. ఈ కార్యక్రమానికిసకాలంలో విజయవంతంగా నడిపేందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

ఉదయగిరిలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

ఉదయగిరి, మార్చి 10, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు స్థానిక అరుణ జిరాక్స్ సెంటర్ నందు విలేకర్ల సమావేశంలో మాజీ వక్ఫ్‌బోర్డు డైరక్టర్ గడియాల్సి ఎస్థాని ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగనన్న పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12న జిల్లా కేంద్రాల్లో విద్యార్థులకి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసంకి నిరసనగా కలెక్టర్‌లకి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా కార్యక్రమం విజయవంతంకి పిలుపునిస్తూ ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం మండల కన్వీనర్‌లు ఉదయగిరి ఉప సర్పంచ్ ముత్తుజా హుస్సేన్ హక్కులరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీద రవిచంద్రను కలిసిన ఆరవ రవీంద్ర యాదవ్

వరికుంటపాడు, మార్చి 10, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా ఎన్నికైనటువంటి బీద రవిచంద్ర యాదవ్‌ను మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆరవ రవీంద్రయాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ అని మరోసారి రుజువు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రవీంద్రయాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

అనుమనముద్రంపేట, మార్చి10, ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ టిట్కో చైర్మెన్ వేములపాటి అజయ్ ఆశీస్సులతో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్‌పేట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా ఆధ్వర్యంలో మార్చి 14న జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు సోమవారం ఎగ్జామ్స్‌కు ఉపయోగపడే పరిక్ష పాడ్స్, పెన్ను, స్కేల్ , విద్యాసామాగ్రిని జిల్లా జనసేన నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్, కృష్ణారెడ్డి, రవి, జమీర్, చదలవాడ హరీష్‌కుమార్, చదలవాడ మృదుల , సంగం మండల జనసేన పార్టీ సీనియర్ అండ్ ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షుడు దాడి భానుకిరణ్, జనసేన పార్టీ ఆత్మకూరు టౌన్ నాయకులు గడ్డం వంశీకుమార్, జనసేన పార్టీ ఆత్మకూరు రూరల్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పంపిణీ చేశారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగుతున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్‌పేట మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్‌బాషా ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు, ఆత్మకూరు నియోజకవర్గ నాయకుల చేతుల మీదుగా జనసేన పార్టీ ఆవిర్భావ పోస్టర్లను ఆవిష్కరించారు. మండలం నుంచి భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని అక్బర్ కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు భానుచంద్ర, కోటయ్య, నాయబ్, చంద్రారెడ్డి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనహితకు ఏపీ మోడల్‌స్కూల్ నందవరం విద్యార్థుల వితరణ

నెల్లూరు, మార్చి10 ప్రభాతవార్త-విద్య : ఏపీ మోడల్‌స్కూల్ నందవరం విద్యార్థులు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీనారాయణ సహకారంతో సోమవారం నగరంలోని స్థానిక జనహిత వాత్సల్య ఫౌండేషన్‌లోని అనాధ చిన్నారుల సహాయార్థం రూ.25000వేల నగదును అందజేసి వారి మానవీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు తమపాఠశాలలోని ఇంగ్లీషు అధ్యాపకురాలు సిహెచ్ కళావాణి ప్రరేపణతో విద్యార్థులు వారి వారి పాకెట్‌మనీ నుండి కొంత నగదును దాయిపెట్టి ఇంతటి కార్యాక్రమాన్ని చేయటం జరిగిందన్నారు. అనాధ చాన్నారులకు ఆదుకోవాలనే తలంపు విద్యార్థుల్లో కలిగించిన ఉపాధ్యాయులు అభినందనీయులని కోనియాడారు. విద్యార్థుల ఆలోచనకు వారి వారి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల వర్గం కూడా పూర్తి సహాయ సహకారాలు అందించటం గర్వకారణమని, ఇటువంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో సమాజం పట్ల ప్రేమ, తోటి వారి పట్ల సోదర భావం ఏర్పడుతుందని, బలమైన సమాజానికి ఇది అవసరమన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతు తమకు విద్యార్థులు చేసిన సాయం మరువ లేదన్నారు. వీరి ఆర్థిక సాయం ఎందతో అనాధ చిన్నారులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికిచేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సరసా శ్రీనివాస్‌కుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దపట్టపుపాలెంలో అక్రమమద్యం విక్రయాలపై దాడులు

కావలి, మార్చి10 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం పెద్దపట్టపుపాలెం గ్రామంలో అనధికారికంగా మద్యం అమ్ముతున్నవారిపై సోమవారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహిం చారు. ఈ దాడుల్లో ఆవుల మౌలాలి బాబు దగ్గర ఉన్న 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు, ఎస్ఐ ఎం.దేవిక, సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీవిద్యకోసం పాటుపడిన మహిళావైతాళికురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకల్లో వక్తలు



కావలి, మార్చి10 ప్రభాతవార్త : స్త్రీ విద్యకోసం పాటుప డిన మహిళావైతాళికురాలు, సామాజిక న్యాయం కోసం పోరాడిన మానవతరామూర్తి, సంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే అని వక్తలు కొనియాడారు. కావలి డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో రంగనా థపురం మున్సిపల్ స్కూల్‌లో సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని గోవిందమ్మ, మెప్మా ఆర్‌పి సుజాత, తదితరులు పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు. సామాజిక రుగ్మతలపై, సాంఘీక దురా చారాలపై పోరాడిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. బాల్య వివాహాలకు, సతీసహ గమ నాలకు వ్యతిరేకంగా తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి పోరాడిన వీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. అనాధ శరణాలయాలు, శిశుహత్యా నిరోధ అశ్రమాలు, వితంతువలకు పునర్వివాహాలు చేయించిన ప్రేమ మయి అని, ఆమె వేగుచుక్కగా నిలిచారన్నారు. ఆమె ప్రజలకు వైద్యశిబిరాల ద్వారా సేవలందించారన్నారు.

లెంటల్ లెవల్‌కి వచ్చిన బుచ్చి కూరగాయల మార్కెట్ నిర్మాణం

బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం కూరగాయాల మార్కెట్ నిర్మాణం లెంటల్‌లెవల్‌కి వచ్చేసింది. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవతో తేజా డెవలప్‌ర్స్ 2 కోట్ల తో నిర్మాణం చేస్తున్న ఈమార్కెట్ నిర్మాణం విషయం ఇటీవల వాస్తు మేధావులకు కూడా చూపించడం జరిగింది. వారు అన్ని విధాలా పరి శీలించి బాగుందని మరి కొన్ని సూచనలు కూడా చేశారు. వేగంగా నిర్మాణం జరుగుతున్న ఈ మార్కెట్ మరి కొన్ని నెలలో పూర్తి కావచ్చునని నిర్వాహకులు తెలిపారు. ఈమార్కెట్ నిర్మాణం చేస్తు కూరగాయాల దుకాణాలు అన్ని ఒకే సముదాయంలో కి వస్తే మున్సిఫాల్టీకి కూడా ఆదాయం వస్తుందని చెప్పవచ్చు. మార్కెట్‌లో కుళాయిలు, బాత్‌రూంలు, వెహికల్ పార్కింగ్ అన్ని క్రమ ప్రకారం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బీద ఎమ్మెల్సీ కావడంతో కావలిలో సిద్ధు సంబరాలు

కావలి, మార్చి10 ప్రభాతవార్త : టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర ఎమ్మెల్సీగా 2వసారి నియమింపబడడంతో కావలిలో జనసేన సీనియర్‌నేత ఎంవి సిద్ధు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కావలి ఓవర్‌బ్రిడ్జి సెంటర్‌లో బాణాసంచాపేల్చి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడారు. బీద రవిచంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టాలన్నారు. తాను ఈ స్థాయికి రావడానికి బీద రవిచంద్ర కారణమన్నారు. తనకు అండగా నిలబడే వ్యక్తి రవిచంద్ర అన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు పాటుపడితే కావలి కనకపట్నం అవుతుందన్నారు. సిద్ధు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి : ఎంపిడిఒ

అనంతసాగరం, మార్చి10, ప్రభాతవార్త: మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. సోమవారం రేవూరు రైతు సేవా కేంద్రం ధాన్యం కొనుగోలు కే ంద్రాలపై ఆయన రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులందరూ గిట్టుబాటు ధరలు పొందేలా ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం సాధారణ రకము పుట్టి ధాన్యం 19,550రూపాయలు, గ్రేడ్ రకం పుట్టి ధాన్యం 19,720రూపాయలు వంతున కొనుగోలు చేయడం జరుగుతుంది కాబట్టి రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించాలన్నారు. గోనె సంచులను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా వాహనాలను ఏర్పాటు చేసి లోడింగ్ చార్జీలు కూడా ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. కావున దళారులను నమ్మి మోసపోకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తేమ శాతం 17కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తారని స్థానిక అగ్రికల్చర్ అసిస్టెంట్, పిఎసిఎస్ సిఇఒలను ఈ విషయమై తగు సూచనలుకు సంప్రదించవచ్చని తెలిపారు. ముందుగా రైతులతో సంప్రదించి కొనుగోలు తేదీలను ముందుగా ప్రకటించి అన్ని వివరాలను తెలిపి ధాన్యం కొనుగోలు చేస్తారని కావున ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సంప్రదించి రైతులు తమ పంటకు తగిన గిట్టుబాటు ధరలు పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణరావ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ , సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పేదవాళ్ళకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

ఆత్మకూరు,మార్చి10,ప్రభాతవార్త: పేదవాళ్ళకు ఇళ్ళ స్థలాలు కేటాయిం చాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆత్మ కూరు టౌన్ సమితి ఆధ్వర్యంలో సో మవారం ఆర్‌డిఒ బి.పావనికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సిపిఐ ఆత్మకూరు నియోజకవర్గ కార్య దర్శి యామాల మధు మా ట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌లో భాగంగా అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు కేటాయింపులు, గ్రామాల్లో 3సెంట్లు, నగరాల్లో రెండు సెంట్లు అలాగే ఇల్లు కట్టుకోవడానికి నాగులు లక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించారు. కానీ నేటికీ 8నెలలు దాటినా కూటమి ప్రభుత్వం అర్హులకు ఇళ్ళ స్థలాలు కేటాయించిన దాఖలాలు లేవు. ఇళ్ళ స్థలాల దరఖాస్తు కోసం ప్రజలు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఓపెన్ కావడం లేదని అధికారులు చెబుతున్నారన్నారు. ఇది కూటమి ప్రభుత్వం వైఫల్యం పేద ప్రజలకు చేస్తున్న దగా అని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం అధికారాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ లేవు, చదువుకునే వారికి విద్యా దీవెన లేదు, నెలకు 15వేలు విద్యార్థుల చదువులకు ఇస్తామనని చెప్పి న మాటలు మాటలకే పరిమితమయ్యాయి. కాలేజీల్లో చదివే విద్యార్థులు విద్యాదీవెన ఇవ్వకుంటే ఎలా చదవాలి యాజమాన్యం ఫీజులు కట్టమని వత్తిడి చేస్తున్నారు. టిడ్కో గృహాల్లో పూర్తిస్థాయిలో వసతలు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఆత్మకూరు టౌన్ కన్వీనర్ జంగం నాగరాజు, నాయకులు టి.మాధవరావ్, టి.నర్సింహులు, కృష్ణయ్య, చెంచయ్య,మహిళలు పాల్గొన్నారు.

మరోసారి శాసనమండలి సభ్యుడిగా బీద ఎన్నిక పట్ల టీడీపీ శ్రేణుల సంబరాలు

నెల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ శాసన మండలి సభ్యుడు తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మరోసారిశాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన సం దర్భంగా తెలుగుదేశం పార్టీలో టీడీపీ నేతలు సంబ రాలు చేసుకున్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘ నంగా నివాళులర్పించారు. అనంతరం కార్యాల యంలో స్వీట్లు పంచి బాణ సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పు డు పార్టీకి అండగా ఉంటూ కార్యకర్తలకు భరోసా కల్పించిన నాయకుడని బీద రవిచంద్రని కొనియాడారు. అలాంటి నాయకుడికి మరోసారి శాసన మండలి సభ్యుడిగా అవకాశం కల్పించిన చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

పంచాయతీ కార్యదర్శిల పైన పనిబారాన్ని తగ్గించండి

బిట్రగుంట మార్చి 10ప్రభాతవార్త రాష్ట్రప్రభుత్వం వివిధ సర్వేల పేరుతొ సెలవుది నాలలో కూడా పనిచేయడం వల్ల రెగ్యులర్ విధులతో పాటు తీవ్ర వత్తిడికి గురివుతున్నామని సోమవారం కార్యదర్శులు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం దృష్టికి వినతిపత్రం రూపంలో తమ ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ సెలవు దినాలలో కూడా రకరకాల సర్వేలు చేయాలని వత్తిడి తేవడం వల్ల అనారోగ్యం పాలావుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేసారు. ఈ షయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎంపిడిఒ వారికి హామీ ఇచ్చారు.

బాలింతలు, గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఇనమడుగు(కోవూరు,) మార్చి 10 ప్రభాతవార్త , బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా క్షయ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జరుగుతున్న పీఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని ఆయన పరిశీఇంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భవతులకు, బాలింతలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించాలన్నారు. తప్పనిసరిగా గళ్ల పరీక్ష నిర్వహించాలన్నారు. అనంతరం లేగుంటపాడు గ్రామంలో జరిగిన ఫ్యామిటీ డాక్టర్ కార్యక్రమాన్ని కూడా ఆయన పరిశీలించి మంచంలో ఉన్న రోగులను ప్రత్యేకంగా మాట్లాడారు. ఇటువంటి వారు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలన్నారు. అనంతరం 108 వాహనాన్ని కూడా ఆయన నిశిత పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిరంజన్, సీహెచ్‌వో ప్రభావతి, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు ఉన్నారు.

దొడ్డంరెడ్డి నివాళులు

కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : కోవూరులోని కోనమ్మతోటకు చెందిన వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ సతీమణి శిరీష సోమవారం మృతిచెం దారు. ఈ మేరకు ఆమె పార్థివదేహానికి జిల్లా వ్యవ సాయ సలహా మండలి మాజీ అధ్యక్షుడు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి తనసాను భూతిని తెలియజేశారు.వైసీపీ నాయకుడు మందారవి, తది తరులు ఉన్నారు.

నాణ్యతగా నిర్మాణాలు

కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల జడ్పీ నిధుల ద్వారా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులను సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణాలు నాణ్యతగా నిర్మించారని, త్వరలో వీటిని అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణి, తదితరులు ఉన్నారు.

మాజీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ గౌస్ మృతి

సైదాపురం, మార్చి 10, ప్రభాతవార్త సైదాపురం గ్రామానికి చెందిన మాజీ మైనార్టీ, టీడీపీ సీనియర్ నాయకుడు మహ్మద్ గౌస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

ఉద్యానపంటలపై రైతులకు అవగాహన

సైదాపురం, మార్చి 10, ప్రభాతవార్త మండల పరిధిలోని లింగన్నపాలెం గ్రామంలో రైతు నరసరాజుకు చెందిన మామిడి తోటను జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎంవీ సుబ్బారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మామిడి తోటలో పూమొగ్గ దశ నుండి గోలి కాయ దశ వరకు రైతులు చేపట్టాల్సిన సస్య రక్షణపై అవగాహన కల్పించారు. ఉద్యాన పంటలైన నిమ్మ, బొప్పాయి పంటలకు సంబంధించి తెగుళ్లు నివారణపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖాధికారి వి.ఆనంద్, హార్టికల్చర్ అసిస్టెంట్ మదన్, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ

సైదాపురం, మార్చి 10, ప్రభాతవార్త ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా సైదాపురం పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ వెంపోటి శాంతమ్మ, పంచాయతీ కార్యదర్శి శశి ఇంద్రాని,ఉప సర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటినుంచి తడి చెత్త, పొడి చెత్తను సోమవారం స్వీకరించారు.

కూలీలకు కనీస వేతనం కల్పించాలి

వింజమూరు, మార్చి 10, ప్రభాతవార్త వింజమూరు మండల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస వేతనం రూ.300లు వచ్చేలా సిబ్బంది చర్యలు చేపట్టాలని ఏపీడీ శివన్నారాయణ పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంను అంద రూ వినియోగించుకోవాలని, నిర్ధారిత కొలతల మేరకు కూలీలతో పని చేయించి గరిష్ట వేతనం రూ.300లు పొందేలా పని చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పని ప్రదేశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించడం జరిగింది. మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ప్రస్తుతం వ్యవసాయ సీజన్ పనులు తక్కువగా ఉన్నందున ఉపాధి పనులకు కూలీలు ఇచ్చే విధంగా వారికి అవగాహన కల్పించి పనులు చేపట్టాలన్నారు. గృహ నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏపీవో చెంచయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త :కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటివరకు ఏయే ప్రాంతాల్లో రైతులకు షెడ్యూలింగ్ ఇచ్చారు.. రైతులకు ఏయే ప్రాంతాల్లో గోతాలు ఇచ్చారు.. అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్రంలో ఉన్న సిబ్బం ది రైతులకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన తేమశాతం మిషన్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చైతన్య, రాజశేఖర్, మౌనిక, తదితరులు ఉన్నారు.

రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలి

ల్యాబ్ సేవలు మరింత విస్తృతం చేయాలి

కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంబంధిత వైద్యులు మరింత మెరుగైన సేవలు అందించేలా దృష్టి పెట్టాలని జిల్లాక్షయ,ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆయన ఆస్పత్రి వైద్యులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఎల్‌సీడీసీ సర్వే పూర్తయిందని, 96.49 శాతంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారన్నారు. ఈ సందర్భంగా 30 కేసులు గుర్తించడం జరిగిందని, వారందరికీ ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని, వీటితో పాటు ఇంట్లో ఉన్న అందరికీ పెప్ టెస్ట్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల్లో గర్భ వతులు, ఎయిడ్స్, డయాబిటిక్ పేషెంట్లకు తప్పనిసరిగా ల్యాబ్‌లో పరీక్ష చేయించాలన్నారు. శరీరంపై ఏమైనా స్పర్శ లేని మచ్చలు ఉంటే వాటిని గుర్తించి అటువంటి వారిని కూడా పరీక్ష చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, వైద్యులు డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ మయుద్దీన్, డాక్టర్ గంగాధర్, తదితరులు ఉన్నారు. కోవూరులో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా క్షయ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్‌లో పలు రికార్డు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంబంధించిన ల్యాబ్ సేవలను మరింత విస్తృతం చేసేలా ల్యాబ్ టెక్నీషియన్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా రికార్డు నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు వాటిని అప్‌డేట్ చేసేలా ల్యాబ్ టెక్నీషియన్లు చొరవ తీసుకోవాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలను పాటిస్తూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆయన రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్లు, క్షయ నివారణ అధికారులు ఉన్నారు.

కండలేరులో 50.815 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),మార్చి10ప్రభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో సోమవారం ఉదయానికి50.815 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలి పారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 825 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వా రా 110 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 160 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1005 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధి కారులు తెలిపారు.

తిక్కన పార్కును అభివృద్ధి చేసి ఆహ్లాదకరంగా మారుస్తాం

రాపూరు,మార్చి10ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని దాబల చెరువు వద్ద వున్న తిక్కన పార్కును అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణం వుండేలా మారుస్తామని పెంచలోనదేవస్థానం మాజీఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన తిక్కన పార్కును రాపూరుకు చెందిన నాయకులతో కలసి పరిశీలించారు.పార్కులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలు కూర్చునేందుకు బల్లలు,ఇతర సౌకర్యాలను వెంకటగిరి ఏమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకువెల్లి అభివృద్ధి పనులు ప్రారంబించి ప్రజలకు పార్కును అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈయన వెంట టిడిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి,సమయం ప్రసా ద్,పఠాన్ ఛాన్ బాషా, ఖాధర్ బాషా, నజీర్,నల్లవడ్ల బాస్క రెడ్డి,మాజీ ఏయంసీ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

రాత్రిళ్ళు గ్రామాలలో దొంగలు హల్ చల్

మనుబోలు మార్చి 10 ప్రభాతవార్త మండలకేంద్రమైన మనుబోలు,కేఆర్‌పురంలోని ఒ దుకాణంలో ఆదివారం రాత్రి దొంగతనానికి ప్రయత్నించి విఫలమైనట్లు స్థానికులు తెలిపారు. అయితే ఓ మోటర్ బైక్‌పై ఇద్దరు ఆగంతకులు వచ్చి దుకాణం షట్టర్‌ను తెరిచేందుకు ప్రయత్నిస్తుండగా ఓ యువకుడు కేకలు వేయడంతో దుకాణం దారులను అప్రమత్తంఅవడంతో మోటార్ సైకిల్ వదిలి ఆగంతకులు పరారు అయ్యారు. మోటార్ సైకిల్‌నుస్వాధీనం చేసుకొని విచారిస్తున్న పోలీసులు.

శాసనమండలిలో ఉదయగిరి జిల్లా ప్రస్తావన డాక్టర్ వేణుగోపాల్

ఉదయగిరి, మార్చి 10, ప్రభాతవార్త ఉదయగిరి ప్రత్యేక జిల్లా ఏర్పాటు గురించి రాష్ట్ర ఆర్థిక మంత్రి శాసన మండలిలో ప్రస్తావించటం హర్షించదగ్గ విషయమని ఉదయగిరి ప్రత్యేక జిల్లా సాదన సమితి అధ్యక్షులు డాక్టర్ కే.వేణుగోపాల్ అన్నారు. ఆదివారం స్థానిక చైతన్య ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి ఈ ప్రాంత భవిష్యత్తు కోసం సొంత పనులు కూడా మానుకొని ఒక సామాజిక ఉద్యమంగా భావించి ప్రత్యేక జిల్లా ఉద్యమాన్ని ముందుకు నడిపించామని అన్నారు. ఈ ప్రత్యేక జిల్లా ఉద్యమంలో మీడియా సహకారం మర్చిపోలేనిదని ఆయన గుర్తు చేశారు. ఇటీవల శాసనమండలిలో ఒక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జిల్లాల ఏర్పాటులో అశాస్త్రీయ విధానాలు అవలంభించిందని అయితే అనేక ప్రతిపాదనలు నూతన జిల్లాల కోసం వస్తున్నాయని, వాటిలో ఉదయగిరి, ఎమ్మిగన్నూరు కూడా ఉన్నాయని చెప్పటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రత్యేక జిల్లా ఉద్యమం శాసనమండలి దాకా వెళ్లిందంటే ప్రత్యేక జిల్లా కల నెరవేరనున్నట్లు అర్థం చేసుకోవాలని అన్నారు. అదే విధంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను కలిసి ప్రత్యేక జిల్లా గురించి అసెంబ్లీలో ప్రస్తావించిమని అడిగామని ఆయన దానికి చాలా భాగా స్పందించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని తప్పకుండా ప్రస్తావిస్తానని ఈ ప్రాంతానికి ప్రత్యేక జిల్లా గుర్తింపు ఇవ్వడం సమంజసమని అనటం మరింత శుభపరిణామమని ఆయన అన్నారు. ఈ ప్రాంతాన్ని ఏ విధంగానైన అభివృద్ధి పరచాలని అభివృద్ధి చెందిన ప్రాంతాల సరసన నిలబెట్టాలని శాసనసభ్యులు ఎంతోపట్టుదలగా ఉన్నారని అలాంటి శాసనసభ్యులు మనకు దొరకటం ఈ ప్రాంత అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. జిల్లా ఉద్యమం మరింత విస్తృతం చేద్దామని భావితరాలకు అభివృద్ధి చెందిన ఉదయగిరి ప్రాంతాన్ని అందిద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

జనవాసాల మధ్య సెల్ టవర్ వద్దంటు గ్రామస్తుల ఆందోళన

మనుబోలు మార్చి 10 ప్రభాతవార్త మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామం సచివా లయం సమీపంలో సెల్‌టవర్ ఏర్పాటు చేయ వద్దంటు సచివాలయం వద్ద గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దేవదానం మాట్లాడుతు గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తే రెడియేషన్ వలన క్యాన్సర్‌తోపాటు గర్భవతులు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. టవర్ ఏర్పాటు వెంటనే నిలిపివేయాలని కోరారు.ముఖ్యంగా జన సంద్రం మద్య టవర్ ఏలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఏర్పాటుపై ఆందోళనకు దిగి టవర్ నిర్మాణం పనులు వెంటనే ఆపాలని నినాదాలు చేశారు. తమ బిడ్డలు,వృద్దులు మానసిక వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మనుబోలు గ్రీవెన్స్‌లో తహసిల్దారుకు ఎంపిడివో వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు రమేష్ ముప్పవరపు చిన్న మంజుల బాస్కర్‌రెడ్డి, విజయమ్మ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ కోర్టుల్లో జ్యూడీషియల్ పరిధిపై సమీక్షించాలి

అసెంబ్లీలో తనవాణిని వినిపించిన ఎమ్మెల్యే

కావలి, మార్చి10 ప్రభాతవార్త సివిల్ కోర్టుల్లో జ్యూడీషియల్‌పరిధిపై సమీక్షించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. అమరావతి అసెంబ్లీలో సోమవారం ఎమ్మెల్యే దగుమాటి తనవాణిని వినిపిం చారు. జూనియర్ సివిల్ కోర్టులో కేసులపరిధి 10లక్షలకు తగ్గించాలన్నారు. పొరుగురాష్ట్రాల్లో అమలుచేస్తున్న విధానంను ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేయాలన్నారు. ప్రజలకు సత్వరన్యాయం జరిగేలా చూడాలన్నారు. జూనియర్, సివిల్ కోర్టుల్లో కేసులపరిధిని సమీక్షించాలన్నారు. న్యాయవ్యవస్థలో ఎదురవుతున్న పలు ఇబ్బందులను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. జూనియర్ సివిల్‌కోర్టులో ప్రామి సరి నోట్లు, ఇతర డాక్యుమెంట్లపై కేసులు రూ.10లక్షల వరకే తీసుకునేలా, రూ.10లక్షలకు పైగా వచ్చేకేసులు సీనియర్ సివిల్‌కోర్టు పరిధిలోకి వెళ్లేలా చూడాలన్నారు.ఈ విధానాన్ని పొరుగురాష్ట్రాలు అవలంబిస్తున్నాయన్నారు. జూనియర్ సివిల్‌కోర్టులో 20లక్షల వరకు కేసులు వేస్తున్నందున కేసులు ఎక్కువయ్యి సత్వరన్యాయం ఆలస్యమవుతుందన్నారు.దీంతో ఈకేసుల పరిష్కారానికి అసాంఘిక శక్తులవద్దకు వెళుతున్నట్లు తెలిపారు. అందుచేత న్యాయవ్యవస్థలో కేసుల విధానంపై మార్పును తీసుకువచ్చి సత్వరన్యాయం జరిగేలా చూడాలన్నారు.

ఘనంగా ఆమనగంటి శ్రీరాములు జయంతి వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 10, ప్రభాతవార్త 74 సంవత్సరాల క్రితం ఏపీ ఎన్జీవో సంఘం స్థాపనలో దాని అభి వృద్ధిలో దాని అభ్యున్నతిలో ప్రధాన భూమిక పోషించిన ఆమనగంటి శ్రీరా ములు 104వ జయంతి సందర్భంగా నేడు ఆయన జయంతిని ఒక ప్రత్యేక దినంగా ప్రతిజిల్లాలో, ప్రతి తాలూకాలలో ఆనవాయితీగా జరుపుకోవాలసిన సమయం ఇది అని రాష్ట్ర ఏ పి ఎన్ జి జి ఓ సంఘం పిలుపు మేరకు సోమవరం నెల్లూరు ఎన్ జి జి ఓ భవనం నందు జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

కలువాయి మార్చి 10 ప్రభాతవార్త కలువాయి మండలంలోని నూకనపల్లి పొలాల వద్ద పేకాట నిర్వహిస్తున్న వారిపై కలువాయి పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట నిర్వహిస్తున్న ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 69,200 నగదు,ఐదు మోటార్ బైకులను స్వాధీన పరచుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

భోగ్యం మల్లిఖార్జున కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే

- రూ.20వేలు ఆర్థిక సాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తానని హామీ

ఉదయగిరి, మార్చి 10, ప్రభాతవార్త ఉదయగిరి పట్టణానికి చెందిన భోగ్యం మల్లిఖార్జున ఇటీవల గుండెపోటుతో మరణిం చారు. వారి కుటుంబాన్ని ఆదుకుంటానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు. హామీ మేరకు ఆదివారం రాత్రి ఎమ్మెల్యే కాకర్ల సురేష

నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన బీద రవిచంద్ర

నెల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త : శాసన మండలి సభ్యుడిగా నామినేషన్ పత్రాలను అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారికి బీద రవిచంద్ర సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీద రవిచంద్రతో పాటు కావలి, సర్వేపల్లి, వెంకటగిరి, గూడూరు శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌లు ఉన్నారు.

కొండ బిట్రగుంటలో తిరుమంజనం



బిట్రగుంట మార్చి 10 ప్రభాతవార్త: బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ స్వామి వారి అమ్మవార్లకు తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభం సమయంలో వైఖానస సాంప్రదాయం ప్రకారం గర్భాలయాలు శుద్ధి చేయడం. శ్రీ స్వామివారి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించడం,అనంతరం గర్భగుడిలోని దేవతామూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేయడం తిరుమంజన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తారు. అనంతరం ధ్వజారోహణ సేవలో భాగంగా గరుడ స్వామి ద్వారా ముక్కోటి దేవతలకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికేలా ధ్వజస్తంభం నుండి పతకాన్ని ఎగురు వేస్తారు. ధ్వజారో అనంతరం శేష వాహనంపై విష్ణుమూర్తి అవతారంలో శ్రీ ప్రసన్నుడు గ్రామో త్సవాన్ని నిర్వహిస్తారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు: కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం హనుమంత సేవ జరగనున్నట్లు ఆలయ ఈవో ఆరవ రాధాకృష్ణ తెలిపారు.

వైభవంగా వేణుగోపాలస్వామి వారి చిలక వాహనోత్సవం

బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీరుక్మిణి సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా చిలక వాహనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరుక్మిణి సత్యభామా సమేతుడైన వేణుగోపాలస్వామి వారుగ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కొంజేటి సుబ్బారెడ్డి వవహరించారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు.

పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో పర్యాటక రంగ అభివృ ద్ధిపైప్రత్యేక దృష్టి సారించినట్లు టూరిజం మేనేజర్ సునీల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబాతో కోవూరు మండలంలో పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన ప్రాంతాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని పెన్నానది పరివాహక ప్రాంతంలో టూరిజం శాఖ ద్వారా బోట్ షికార్ ఏర్పాటుకు ఆ ప్రాంత నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి చొరవ చూపుతున్నారని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బోటు షికార్‌కు అవసరమైన ఏర్పాట్లపై పరిశీలిస్తామన్నారు. అదేవిధంగా పాటూరు పంచాయతీ చీరలకు ప్రసిద్ధి అని, ఈ ప్రాంతానికి రాష్ట్ర నలుమూలల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా చీరల కొనుగోలుకు వస్తారని, ఈ ప్రాంతంలో కూడా పర్యాటక శాఖ ద్వారా ప్రత్యేక కౌంటర్లు, వచ్చిన వారికి టాయిలెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయాన్ని కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ సాయికిరణ్, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

సైదాపురం, మార్చి 10, ప్రభాతవార్త : అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన సైదాపురం మండలానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని వెంకటగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చేతుల మీదుగా చికిత్స పొందిన కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ సైదాపురం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మందికి సుమారు రూ.15లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అందించారని తెలిపారు. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, దశయ్యనాయుడు, మునియ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ స్కూల్ మోడల్‌స్కూల్‌గా ఎంపిక ఎమ్మెల్యే

బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని శాంతి నగర్‌లో ఉన్న పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక కావడం హర్షనీయమని వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కో ఆప్షన్‌మెంబర్ దస్తగిరి పేర్కున్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మోడల్ స్కూల్‌గా మార్చడం వల్ల పాఠశాల ఎంతో అభివృద్ధి చెందుతుందని వారు పేర్కున్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బివి ప్రసాద్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గృహాలు బేస్ మట్టాలకే పరిమితం

కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : కోవూరు పంచాయతీ పరిధిలోని గాంధీ సంఘం ప్రాంతంలో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ గృహాలు నేటికీ బేస్ మట్టాలకే పరిమి తమై ఉన్నాయని, అటువంటి వాటి పట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం చెర్లో సం ఘం, గుమ్మలదిబ్బ ప్రాంతాల్లో సీపీఎం నాయకులు చైతన్య యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని పేదలు అధిక వడ్డీలతో నిర్మాణం చేపట్టినా ప్రభుత్వం నుంచి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం బేస్ మట్టాలకే పరిమితమైన కాంట్రాక్టర్లు కట్టిన గృహాలకు వెంటనే మోక్షం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు రమేష్, పెద్దబ్బయ్య, అప్రోజ్, మల్లికార్జున్‌రెడ్డి, రమణయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, సర్దార్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

బీద రవిచంద్రకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే దగుమాటి

కావలి, మార్చి10 ప్రభాతవార్త : శాసనసభ్యుల కోటానుంచి టిడిపి తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, టిడిపి సీనియర్‌నేత బీద రవిచంద్రను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. సోమవారం అమరావతి ఆసెంబ్లీ ఆవరణంలో వారిద్దరి ఆలింగనం అందరిని ఆకర్షించింది. అనంతరం జిల్లానే తలతోకలిసి నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఏఇ మనోహర్‌కి సన్మానం

బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం ట్రాన్స్‌కో ఏఇ మనోహర్‌ని వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, సాయి బాబా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శాంతినగర్‌కి సంబందించి విద్యుత్ సమస్యలపైన విద్యుత్ అదాలత్‌లో అర్జీపెట్టడం జరిగిందని అన్నారు. కొత్తస్తంబాలు, లోవోల్టేజి సమస్య, వీధిదీపాలకు థర్డ్ వైరు కావాలని కోరడం జరిగింది. దీనిపైన స్పందించి ట్రాన్స్‌కో ఏడి సతీష్, టౌన్ ఏఇ మనోహర్ పరిష్కరించడం జరిగింది. వెంటనే వారు సమస్యలు పరిష్కరించారని అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహాయోగ పౌండేషన్ సేవలు అభినందనీయం

- చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా

బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త : పేద మహిళలకు పోషకాహారం అందిస్తున్న మహాయోగపౌండేషన్ సేవలు అభినంద నీయమని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ప్రశంసించారు. బుచ్చి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహాయోగ పౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన బాలింతలకు గుడ్లు, అరటిపండ్లు, బిస్కెట్లు, ప్రోటిన్‌పా డర్, వేరిశనగ ముద్దలు పెరుగు అన్నం,అరటి పండ్లు పంపిణి చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగాపాల్గొన్నారు. హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కొదండరా మిరెడ్డి, సూపరెండెంట్ డాక్టర్ పద్మజాతో కలిసి ఆమె బాలింతలకు పౌష్టికాహారం కిట్లు అందజేశారు. డాక్టర్లు జె వెంకటేశ్వర్లు, డాక్టర్ సహన, ల్యాబ్ టెక్నిషియన్ రవితేజ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

మహాలక్ష్మీపురం హైస్కూల్లో ఆకతాయిల ఆగడాలు

తోటపల్లిగూడూరు, మార్చి 10, ప్రభాతవార్త : తోటపల్లి గూడూరు మండలం కోడూరు పంచాయతీలోని మహాలక్ష్మీపురం జడ్పీ హైస్కూల్లో ఆకతాయిలా అగడాలు మితిమీరి పోయాయి. సోమవారం మహాలక్ష్మీపురం హైస్కూల్లో సరస్వతి దేవి పూజలు నిర్వహించుకుంటూ పిల్లలు నృత్య ప్రదర్శన చేసుకుంటుండగా కొంత మంది మద్యం సేవించి హైస్కూల్‌లోకి ప్రవేశించి చిన్న పిల్లలైన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారు. దీనిపై ఆకతాయిలను అడ్డుకున్న హెడ్‌మాస్టర్‌పై దురుసుగా వ్యవహరించారు. అలాగే వారిని నివారించేందుకు కొందరు స్థానికులు ప్రయత్నించిన వారు మాట వినలేదు. దీంతో స్పందించిన హెడ్‌మాస్టర్ తోటపల్లిగూడూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సై తమ సిబ్బందితో లక్ష్మీపురంలో ఉన్న హైస్కూల్‌కు వచ్చి అందరిని వారించి వారిని అక్కడి నుంచి పంపించడం జరిగింది. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని హెడ్‌మాస్టర్ పోలీసులను కోరారు.

ప్రణయ్ హత్య కేసులో ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన కొప్పాల రఘు

నెల్లూరు సిటీ, మార్చి 10, ప్రభాతవార్త : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు సంచలనం తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నెల్లూరు నగర, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొప్పాల రఘు మాట్లాడుతూ మిర్యాలగూడె పట్టణానికి చెందిన మారుతీ రావు అగ్రకులానికి చెందిన తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో 2018 సెప్టెంబర్ 14న సుఫారీ గ్యాంగ్ తో ప్రణయ్ ను అతి దారుణంగా హత్య చేయించిన విషయమై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్థానిక పోలీస్ యంత్రాంగం విచారణ చేపట్టి 8 మంది నిందితులుగా పేర్కొంటూ 2019లో చార్జిషీట్ దాఖలు చేసిన తీరు పట్ల పోలీసులు కృషి ఎంతో ఉందని తెలిపారు. సుమారు ఐదేళ్లు పైగా కోర్టులో విచారణ సాగగా ఇటీవల వాదనలో ముగించిన వెంటనే నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు తుది తీర్పును వెలువరించిందని తెలిపారు. ఈ కేసులో ఎ2గా ఉన్న నిందితుడు సుభాష్ కుమార్ శర్మకు ఉరిశిక్ష విధించి మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పును వెల్లడించిన ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు న్యాయస్థానాన్ని అభినందిస్తూ కొప్పాల రఘు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు వారి నుంచి 41ఎ నోటీస్ తీసుకున్నంత మాత్రాన గౌరవ న్యాయస్థానం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ విద్యార్థి సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి గోపాల్, అంబేద్కర్ మిషన్ నాయకులు కోడూరు నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకలి తీర్చిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

- ఇక ప్రతి సోమవారం పీజిఆర్ఎస్‌లో ప్రజలకు

ఉచిత భోజన పంపిణీ కార్యక్రమం : జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

నెల్లూరుకలెక్టరేట్, మార్చి 10, ప్రభాతవార్త : సోమవారం కలెక్టర్ కార్యాల యంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆధ్వర్యంలో ఉచిత భోజన పంపిణీ కార్యక్రమం కలెక్టరేట్ ఆవరణంలో జరిగింది. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలు అధిక సంఖ్యలో వస్తుండడంతో పరిష్కార వేదిక మధ్యాహ్నం రెండు గంటల వరకు సాగుతుంది భోజన సమయం కాబట్టి ప్రజలు ఇబ్బందికరంగా ఉండడంతో జిల్లా కలెక్టర్ చరవుచూపి సోమవారం వచ్చే ప్రజలందరికీ ఉచిత భోజనం పెట్టాలని ఆదేశించడంతో జిల్లా పీజి ఆర్ఎస్ జిల్లా అధికారి జడ్ పీసీఈఓ విద్యరమ,జడ్పీ డిప్యూటీ సీఈవో,జడ్పీ సిబ్బంది ఆధ్వర్యంలో భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

జిల్లాలో 3182 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 10, ప్రభాతవార్త : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 318 2.520 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయిం ట్ కలెక్టర్ కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 571. 280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పా రు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతులందరూ కూడా ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోకుండా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రికలు ఆవిష్కరణ

సంగం మార్చి 10 ప్రభాతవార్త : సంగం బస్టాండ్ సెంటర్‌లో సోమవారం నియోజకవర్గం ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీదర్ సూచనల మేరకు మావిళ్ళ ఆనందరావు,తోట బాస్కర్ , గుమ్మలపాటి మదన్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈనెల 14 వ తేదిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కాగా నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 13 సంవత్సరాల నుండి దశాబ్ద కాలంలో ఎన్నోపోరాటాలు,బడిదుడుకులు అవమానాలు తర్వాత కూటమి అధికార భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగు జనసేనపార్టీ ఆవిర్భావ సభకు ఆత్మకూరు నియోజకర్గం సంగం మండలం జనసేనపార్టీనాయకులు,వీరమహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం మండల జనసేన పార్టీ నాయకులు,అభిమాన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతుల వద్ద శనగ పంట కొనుగోలు : జేసీ కార్తీక్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 10, ప్రభాతవార్త : జిల్లాలో 2024 - 25 రబీ సీజనులో 8666 ఏకర్లలో శనగ పంటను సాగు చేసారని, ప్రభుత్వం నాణ్యత ప్రమాణములు కలిగి ఉన్న శనగ పంటకు ఒక క్వింటాలుకు రూ. 5650 కనీస మద్దతు ధర గా ప్రకటించిందని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో శనగపంట మార్కెట్ ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్న ఎడల మార్క్ ఫెడ్ నా ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రల ద్వారా నేరుగా రైతుల వద్ద నుంచి శనగ పంటను కొనుగోలు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందుకు గాను రైతులు ముందుగా తమ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట లో నమోదు కాబడినటువంటి విస్తరణము ననుసరించి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 11, 2025 నుండి 10 రోజుల వరకు (అనగా మార్చి 20, 2025 వరకు) జరుగుతుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత రైతుల వివరములను క్రోడీకరించి ముందుగా చిన్న, సన్న కారు రైతుల నుండి తదుపరి మాత్రమే పెద్ద రైతుల నుండి పంట ఉత్పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు నుంచి రోజుకు 25 కింటాలు పంట ఉత్పత్తిని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు తమ పంట ఉత్పత్తిని బాగుగా ఆరబెట్టుకుని నాణ్యత ప్రమాణములకు తగినట్టుగా. తేమ శాతం 14 శాతం కన్నా తక్కువ ఉండునట్లు చూసుకొని తమకు కేటాయించబడిన కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొని రావాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆధారంగా రైతులకు ముందస్తుగా కొనుగోలు తేదిలను కేటాయించడం జరుగుతుందనీ, ఆయా తేదిలలో కొనుగోలు కేంద్రం ఇంచార్జిని సంప్రదించి పంట ఉత్పత్తి ని తీసుకొని రావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతుల పంట ఉత్పత్తిని జల్లెడ వేసి తేమ శాతం, ఇతర నాణ్యత ప్రమాణాలకు తగినట్లుగా ఉన్న ఎడల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన పంట ఉత్పత్తిని మార్కెఫెడ్ సమకూర్చిన నూతన గోనె సంచులలోనికి మార్చుకొని రైతుల గోనె సంచులు తిరిగి ఇవ్వబడతాయనీ, మరియు ఖాళీ గోనె సంచులను ముందుగా రైతులకు ఇవ్వడం జరగదన్నారు కొనుగోలు చేయబడిన శనగ పంటకు మరియు గిడ్డంగి వద్ద ఆమోదించిన సరుకు మాత్రమే సంబంధించిన నగదును 15 రోజులలో రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు తమ ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలను వాడుకలో ఉండునట్లు సరి చూసుకోగలరని కోరారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించ నటువంటి, రంగు మారిన శనగలు కొనుగోలు చేయబడవన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణములు (గరిష్టంగా) తేమ శాతం 14 శాతం, 2. ఇతర వ్యర్థ పదార్థాలు 1 శాతం, ఇతర పప్పు దినుసు గింజలు 3 శాతం, దెబ్బతిన్న పప్పు దినుసు గింజలు 3 శాతం, కొద్దిగా దెబ్బతిన్న రంగులేని పప్పు దినుసు గింజలు 4 శాతం, 6. పక్వానికి రాని, ముడత/ కుచించకపోయినా పప్పు దినుసు గింజలు 6 శాతం, ఇతర శనగ పంట రకాల గింజలు 2 శాతం, పురుగు పట్టిన పప్పు దినుసు గింజలు 4 శాతం మించి ఉండరాదు. శనగ పంటను విక్రయించుకోవడంలో రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా క్రింది తెలియపరిచిన నెంబర్ల ద్వారా సహాయం పొందాలని కోరారు. మరిన్ని వివరాలకు 8978381839, 8985084988, 9908203264, 6309009805 నెంబర్లను సంప్రదించాలన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్, మార్చి 10, ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలోని వివిధ 24వ డివిజన్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ప్రజలతో కలిసి శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా నగర కార్పొరేషన్ పరిధిలో 26 డివిజన్లకు సంబంధించినవని, వీటి అంచనా విలువ షుమారు 40 కోట్ల రూపాయలని, తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 26 డివిజన్లలో, 18 గ్రామాలలో కలిపి 191 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాము. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాల్గొని, ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువనాయకుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌కి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి, అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అక్షరాల 60 రోజుల్లో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులు పూర్తిచేసి, మే 20వ తేదీన ప్రజలకు అంకితం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు, కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీభాయిపూలే వర్ధింతి కార్యక్రమం

నెల్లూరు,మార్చి10 ప్రభాతవార్త-విద్య : జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్,విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం సావిత్రీభాయి పూలే వర్ధింతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులోభాగంగా నగరంలోని స్థానిక పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్నినిర్వహించటం జరిగిందన్నారు. బాల్యవివాహాలు సతీ సహగమనం, సమాజంలో దురాచారాలను రూపుమాపటంలో పూలే దంపతులు చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే దశంలో మెట్టమెదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి చేసిన పోరాటం గర్వకారణమన్నారు. యువత వారి ఆశయ సాధనకు కృషిచేయ్యాలన్నారు. వీర మహిళలు ప్రవల్లిక, శాంభవి, జిల్లా కార్యదర్శి ప్రశాంత్, నాయకులు యాసిన్ వెంకీ, కిషోర్ పాల్గొన్నారు.

గిరిజనులకు రుణాలు ఇవ్వకపోవడం అన్యాయం దళిత సంఘర్షణ సమితి ధర్నా

కావలి, మార్చి10 ప్రభాతవార్త : సమగ్రగిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా గిరిజనులకు రుణాలు ఇవ్వకపోవడం అన్యాయమని దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. సోమవారం కావలి ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆర్డీఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్